మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :97 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 03-09-2024 పేజీలు :4 వెల : 2రూ

# వరద బాధిత కుటుంబాలను సందర్శించిన సీఎం



నమస్తే హైదరాబాద్ : గత మూడు రోజులుగా భారీ వర్షాలతో అతలాకుతలమైన ప్రాంతాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు ప్రత్యక్షంగా పరిశీలించారు. పలు ప్రాంతాల్లో బాధితులతో స్వయంగా మాట్లాడారు. ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

సహాయక చర్యల్లో నిర్లక్ష్యం వహించొద్దని అధికారులను ఆదేశించారు. సహాయ కార్యక్రమాల ఖర్చులకు వెనుకాడేది లేదన్నారు. పేదలను ఆదుకోవడంలో ఎక్కడా రాజీ పడబోమని స్పష్టం చేశారు.

భారీ వర్షాలపై నిరంతరంగా సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి గారు ఉదయం హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఉన్నతస్థాయి సమావేశంలో పలు ఆదేశాలు జారీ చేసి ఆ వెంటనే బయలుదేరి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లోని నష్టపోయిన ప్రాంతాల్లో సహచర మంత్రులతో కలిసి పర్యటించారు. వరద వల్ల జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన తర్వాత సహాయక చర్యలపై యంత్రాంగానికి అవసరమైన ఆదేశాలు ఇచ్చారు.

ఆ తర్వాత ఖమ్మం కలెక్టరేట్ లో ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలతో పాటు ప్రజా ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

చేపట్టాల్సిన పనులపై ముఖ్యమంత్రిగారు అధికారులకు మార్గనిర్ధేశం చేశారు. స్వయంగా రెండు రోజులుగా ప్రజలను రక్షించే పని చేసినప్పటికీ దురదృష్టవశాత్తు 16 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల ఆస్తులు, లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. నిరంతరాయంగా పనిచేయడం వల్లే ప్రాణ, ఆస్తినష్టం సాధ్యమైనంత మేరకు నివారించగలిగామని చెప్పారు.

వరదల వల్ల ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు రూ.5లక్షల సాయం చేస్తామన్నారు. పాడి పశువులు చనిపోతే రూ.50 వేలు, గొర్రెలు, మేకలు చనిపోతే రూ.5వేలు ఇస్తామన్నారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ.10వేలు పరిహారం ఇస్తామన్నారు.

తాజా పరిస్థితులను ప్రధాని, కేంద్ర హోం మంత్రికి వివరించామని, తక్షణమే నష్ట నివారణకు సహకరించాలని అడిగిన విషయాన్ని ప్రజలకు వివరించారు. తాత్కాలిక ఉపశమనంగా ప్రాథమిక అంచనా ప్రకారం కేంద్రాన్ని రూ.5,438 కోట్ల రూపాయాలు ఇవ్వాలని కోరాం. జరిగిన నష్టాన్ని ప్రధాని స్వయంగా పరిశీలించాలని కోరినట్టు చెప్పారు.

జరిగిన నష్టంలో ప్రజలకు ఎంత చేసినా తక్కువే. ప్రజలు సర్వం కోల్పోయారు. కట్టుబట్టలతో మిగిలారు. ఇండ్లలో బురద మిగిలింది. వాళ్లను ఆదుకోడానికి ఒక్క ఖమ్మంలో 34 క్యాంపులు 2,119 కుటుంబాల్లో 7,467 మందికి రాష్ట్ర ప్రభుత్వం వసతి ఏర్పాటు చేసింది. ప్రభుత్వం మంచి పనులకు సహకరించడానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు 5 లక్షలు సీఎం సహాయనిధికి ఇచ్చారంటూ అభినందనలు తెలిపారు.

రెస్క్యూ, రిపేర్, రిస్టోర్, రిపోర్టుతో జిల్లా యంత్రాంగం రాబోయే 5 రోజులూ కష్టపడి పనిచేయాలని, ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని, సహాయక చర్యల్లో నిర్లక్ష్యం వహించొద్దని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. భారీ నష్టం జరిగిన సమయంలో ప్రజలు కోపంలో, బాధలో ఉంటారని, వారు బాధల్లో ఉన్నప్పుడే మనం వెళ్లాలి. రాత్రి ఇక్కడే బస చేస్తా. ప్రజల్లోనే ఉంటానంటూ ప్రజలకు ముఖ్యమంత్రి గారు భరోసానిచ్చారు.

## భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు



నమస్తే హైదరాబాద్ : ఖమ్మం జిల్లా: ఖమం జిల్లాతో పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయని.. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలో చాలా ప్రాంతాలు దెబ్బతిన్నాయని తెలిపారు. ముందు జాగ్రత్తగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రాష్ట్రంలో అధికారులను అప్రమత్తం చేశారని తెలిపారు. ఈరోజు(సోమవారం) ఖమ్మంలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాలపై అధికారులకు ఆదేశాలు ఇచ్చి హెచ్చరించిన రెండు రోజుల్లోనే విపత్కర పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.తాను తన జీవితంలో ఇంతవరకు ఇలాంటి వరద చూడలేదని అన్నారు. వాగులు, నదులు పొంగాయని చెప్పారు. సబ్ స్టేషన్లు మునిగిపోయాయని....విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని చెప్పారు. ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. బాధితులకు అండగా నిలిచామని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అధికారులను అభినందిస్తున్నానని.. వారు అందించిన సేవలు మరువలేనివని మంత్రి భట్టి విక్రమార్క ప్రశంసించారు.

2లో

## మున్నేరు ప్రళయం దాటికి వేల కోట్ల నష్టం



నమస్తే హైదరాబాద్ : ఖమ్మం జిల్లా: జిల్లాలో ఎప్పుడో 85 ఏళ్ల క్రితం మున్నేరు వద్ద 35అడుగుల వేర ప్రవహించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మళ్లీ ఇప్పుడు 35అడుగులు మున్నేరు నీటి మట్టం దాటిందని చెప్పారు. మున్నేరు ప్రళయం దాటికి వేల కోట్ల నష్టం జరిగిందని అన్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం కోసం హెలికాప్టర్ తెప్పించే ప్రయత్నం చేశామని గుర్తుచేశారు. వాతావరణం అనుకూలించక సాధ్యం కాలేదని తెలిపారు. ఈ వరదలకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.తక్షణ సహాయం కింద బాధిత కుటుంబాలకురూ. రూ. 10 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాజకీయం చేయాలని తాను మాట్లాడటంలేదని చెప్పారు. వరదలను కూడా ప్రతిపక్ష పార్టీలు రాదంతం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. శవాల మీద పేలాలు ఎరుకున్నట్లు ప్రతిపక్ష పార్టీలు చిల్లర రాజకీయం చేస్తున్నాయని విమర్శలు చేశారు. వరదల్లో చిక్కుకున్న వారికి భరోసా ఉండాల్సింది పోయి వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో ఇంత భారీ ఎత్తున మున్నేరు ప్రమాదకర స్థాయిలో ప్రవహించలేదని చెప్పారు. చాతనైతే మంచి సూచనలు ఇవ్వండి రెచ్చగొట్టే ప్రయత్నం చెయొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితవు పలికారు.

## హైడ్రా కూల్చివేతలకు బ్రేక్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: హెచ్ఎండీఏ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి గుండెల్లో హైడ్రా గుబులు రేపుతోంది. ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉంటే నోటీసులు ఇస్తోంది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత హైడ్రా కాస్త సైలెంట్ అయ్యింది. ఇందుకు పలు కారణాలు ఉన్నాయి. గత రెండురోజుల నుంచి తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌లో ఆ ప్రభావం ఎక్కువే ఉంది. సిటీ, శివారులో వర్ష బీభత్సం ఉండటంతో సహాయక పనుల్లో అధికారులు నిమగ్నం అయ్యారు.

## మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా..

నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి.. ఈ క్రమంలో భారీ వర్షాలు, వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. గతంలో రూ. 4 లక్షలుగా ఉన్న నష్టపరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే, కంటింజెన్సీ ఫండ్ కింద వర్షాలు, వదరలతో అతలాకుతలమైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఖమ్మం పర్యటనకు బయలుదేరి వెళ్లారు.

## రాష్ట్రంలో భారీ వర్షాలు.. రూ. 5 వేల కోట్ల నష్టం



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట : రాష్ట్రంలో రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్షణమే కేంద్రం రూ. 2 వేల కోట్లు కేటాయించాలని కోరామని పేర్కొన్నారు.

### తెలంగాణలో పలు ప్రాంతాల్లో

## రెడ్ అలర్ట్:



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట: బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే జలాశయాలకు భారీ ఎత్తున వరదనీరు చేరుతోంది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా వరదల్లో చిక్కుకుని 10మంది ప్రాణాలు వదిలారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సైతం వరస సమీక్షలు నిర్వహించి అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. సీఎం ఆదేశాలతో ప్రాణ, ఆస్తి నష్టం నివారించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా

2లో

# భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు

మంత్రులు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పనిచేయడం చూడలేదని అన్నారు. మంత్రులు, అధికారులు సహాయక చర్యలలో పెద్దఎత్తున పాల్గొన్నారని తెలిపారు. హెలికాప్టర్లు రప్పించేందుకు చాలా ప్రయత్నాలు చేశామని.. వాతావరణం అనుకులించలేదని అన్నారు. ప్రజల కోసం వారి కష్టాల్లో పాలు పంచుకునేందుకు ముఖ్యమంత్రి ఈరోజు ఖమ్మం వచ్చారని తెలిపారు. ముందు తాత్కాలిక ఉపశమనం కోసం అత్యవసర సాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. నష్టం అంచనాలు వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. టిట్వర్, సోషల్ మీడియాకు పరిమితమైన కొందరు నేతలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు.

## మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా..

చనిపోయిన పాడి గేదెలు ఒక్కో దానికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 30 వేల నుంచి రూ. 50 వేలకు పెంచాలని, మరణించిన మేకలు, గొర్రెలకు ఒక్కోదానికి ఇచ్చే రూ. 3 వేల సాయం రూ.5 వేలకు పెంచాలని సీఎం ఆదేశించారు. తక్షణం బాధిత కుటుంబాలకు అందించాలని సూచించారు. వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూ. 10 వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయలని ఆదేశించారు.రాష్ట్రంలోనే కాకుండా, జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు 24 గంటలు పని చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని చెప్పారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, నిత్యావసర వస్తువుల పంపిణీ, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టంపై అన్ని విభాగాల నుంచి ప్రాథమిక నివేదికలు తెప్పించి, కేంద్ర ప్రభుత్వం నుంచి తక్షణ సాయం కోరేందుకు నివేదికను సమర్పించాలని ఆదేశించారు.రాష్ట్రంలో జరిగిన ఈ ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అధికార బృందాలతో పాటు స్వయంగా ప్రధానమంత్రి ఈ విపత్తును పరిశీలించేందుకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కునేందుకు తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (%ు+ణ=ఖీ%) ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. 25 పెద్ద టవర్లు కూలిపోయినప్పటికీ విద్యుత్తు సిబ్బంది వెంటనే కరెంట్ సరఫరాను పునరుద్ధరించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అదే విదంగా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్తు సమస్యలు, ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి నష్టాలను నివారించాలని చెప్పారు. వాగులు, వంకలు పొర్లుతున్న దృష్ట్యా దెబ్బతిన్న రోడ్లు, వరద ప్రవహిస్తున్న రోడ్లపై నుంచి ఎవరూ దాటే ప్రయత్నం చేయవద్దని ముఖ్యమంత్రి హెచ్చరించారు. రెవిన్యూ, పోలీసు, ఇతర విభాగాల అధికారులు బృందాలు ఏర్పడి అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# తెలంగాణలో పలు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్: మంత్రి ఉత్తమ్..

వేస్తున్నారు.ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లాలో పర్యటించారు. నడిగూడెం మండలం రామచంద్రపురం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువకు గండి పడిన ప్రదేశాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులను అప్రమత్తం చేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. పంట నీట మునిగిన రైతులు ఎవ్వరూ ఆందోళనకు గురికావొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అందరినీ ఆదుకుంటుందని మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..” భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. దురదృష్టవశాత్తూ కోదాడ, హుజూర్నగర్ ప్రాంతాల్లోనే అతి భారీ వర్షాలు పడ్డాయి. వర్షాలకు కోదాడ ప్రాంతంలో ఇద్దరు మృతిచెందడం బాధాకరం. నాగార్జున సాగర్ ఎడమ కాలువ తెగిపోవడం వల్ల 300ఎకరాల్లో పంట నీట మునిగి నష్టం వాటిల్లింది. ముఖ్యమంత్రితో చర్చించి నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం. ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వారం రోజుల్లో గండి పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం” అని చెప్పారు.

## రాష్ట్రంలో భారీ వర్షాలు.. రూ. 5 వేల కోట్ల నష్టం

జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మోదీని ఆహ్వానించామని సీఎం చెప్పారు.ఖమ్మం జిల్లాకు వెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. సూర్యాపేట జిల్లాలో కాసేపు ఆగారు. జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టంపైన ముఖ్యమంత్రి ఆరా తీశారు. సూర్యాపేట జిల్లాలో 30 సెం.మీ. అతి భారీ వర్షం కురిసిందన్నారు. అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పంట, ఆస్తి నష్టం పైన అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారు. మంత్రులు, ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు.ఖమ్మం, నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీకి వివరించి సాయం కోరినట్లు సీఎం తెలిపారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, పశువులు చనిపోతే రూ. 50 వేల సాయం, పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి రూ. 10 వేల సాయం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సీఎం ప్రకటించారు. సూర్యాపేట కలెక్టర్‌కు తక్షణ సాయంగా రూ. 5 కోట్లు కేటాయిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. పాఠశాల సెలవులపైన జిల్లా కలెక్టర్లకు నిర్ణయాధికారం ఇచ్చామన్నారు. వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చేందుకు పని చేయాలి. రాజకీయాలకు ఇది సమయం కాదు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మేడిపల్లి సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ): పీర్జాదిగూడ నగరపాలక సంస్థహోమేయర్ అమర్ సింగ్ గారి ఆధ్వర్యంలో మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి, ఘట్కేసర్ ట్రాఫిక్ సీఐ పరశురామ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు అనంతరం మేడిపల్లి సీఐ మేయర్ అమర్ సింగ్ కి శుభాకాంక్షలు తెలియజేశారునిన్న కురిసిన భారీ వర్షాల కారణంగా మేయర్ అమర్ సింగ్ మేడిపల్లి సీఐ,ఘాట్కేసర్ ట్రాఫిక్ సీఐ తో ట్రాఫిక్ సమస్యల పై చర్చించారు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భీమిరెడ్డి నవీన్ రెడ్డి కౌడ పోచయ్య,అనంతరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి సతీష్, పాశం బుచ్చి యాదవ్, తుంకుంట్ల శ్రీధర్ రెడ్డి, యాసారం మహేష్



తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల మూలంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్



నాగారం,నమస్తే హైదరాబాద్:( సెప్టెంబర్2) రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల మూలంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని అఖిల భారత రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల మూలంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతాంగానికి వరికి ఎకరానికి 40 వేల రూపాయలు పత్తికి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం కింద ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం సంభవించిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 220కి పైగా చెరువులు తెగిపోయాయని వేలాది ఎకరాల పంటభూములు కోతకు గురవటంతో పాటు పొలాల్లో ఇసుక మేటలు పెట్టి సేద్యానికి పనికి రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్గొండ, జిల్లాలో భారీగా పంట నష్టం సంభవించిందని తెలిపారు. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజానీకం తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని అన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం కోరుతున్నదని అన్నారు.ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందించాలి.పశువులు, కోళు ׅ కోల్పోయిన వారి నష్టానికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు. తెగిపోయిన చెరువులు కుంటలను గండ్లు పడిన కాలువలను వెంటనే మరమ్మతులు చేయించాలని నష్టపోయిన పంటల వివరాలను రికార్డు చేసి తగిన నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. వరద కోతకుగురైన,ఇసుక మేటలు వేసిన భూములు సాగులోకి తెచ్చుకొనేందుకు ఆర్థిక సహకారం అందించాలని అన్నారు.రాష్ట్రంలో తక్షణమే పంటల బీమా పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని ఇంకా వర్షం, వరద ప్రమాదం పొంచి ఉన్నందున ముందస్తుగానే తగిన సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్, అరుణోదయ రాష్ట్ర నాయకులు తడకమల్ల సంజీవ్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జాజుల సామేల్,యానాల సుధాకర్ రెడ్డి, లింగారెడ్డి, రాజ్ కుమార్, సమాద తదితరులు పాల్గొన్నారు.

# కాలువను పునర్నిర్మాణం చేయాలని దేవునూర్ గ్రామ ప్రజల డిమాండ్

ధర్మసాగర్ , సెప్టెంబర్ 2 (నమస్తే హైదరాబాద్) ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామ యాకూబ్ షావాలి దర్గా కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించబడినది ప్రతి శుక్రవారం రోజున గ్రామస్తులు అలాగే పలు గ్రామాలనుండి ప్రజలు యాకూభ్ షావాలి దర్గ కు వచ్చి పూజాలు ,జెండాలు కట్టడం కార్యక్రమాలు అలాగే కందూర్లు చేస్తారు.గత కొన్ని రోజుల నుండి దర్గా దగ్గర ఉన్న కాలువ మోరీ పైపులను పూడ్చి నందున రోడ్డు పైకి నీరు జామ్ ఔతున్నాయి ముఖ్యంగా పెద్ద వెహికల్స్ పోయినప్పుడు రోడ్డు డ్యామేజ్ వల్ల గుంతలో ఉన్న నీళ్లు దర్గాలో పడుతున్నావని గ్రామస్తులు అన్నారు ఈ విషయాన్ని గ్రామస్తులు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్లగా విషయం పట్లా స్పందించిన దేవునూర్ గ్రామ స్పెషల్ ఆపీసర్ సంతోష్ కుమార్ కార్యదర్శి రూప స్పందిచి మాట్లాడుతూ కాలువను పూడ్చిన రైతులతో మాట్లాడి తిరిగి కాలువ తీపిస్తామని అన్నారు రోడ్డు



పైకి నీరు రాకుండా పునర్ నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తిరుపతి ముస్లిం అధ్యక్షుడు మహమ్మద్ అశ్రఫ్ వాంకే రాజన్న చిరంజీవి రాజు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు

# లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద వరద నీటిని పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రూ. 4 కోట్ల అంచనావ్యయంతో నిధులతో బాక్స్ కల్వర్ట్ మరియు వరదనీటి కాలువ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినదని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండిపోవడంతో సోమవారం స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు, వాహన దారులకు ,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని,ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చేపట్టడానికి గాను ,శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామని తెలిపారు.పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ ప్రసాద్ , డీఈ రమేశ్, ఏఈ భాస్కర్, మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్దన్ రెడ్డి, యాదగిరి గౌడ్, చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గోపాల్ యాదవ్, రవి యాదవ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

## లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ విజ్ఞప్తి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.గత మూడు రోజులనుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నగర జీవనం స్తంభించింది. ఎక్కడికక్కడ నాలాలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరింది. దీంతో సమీపంలోని ఇళ్లలోకి సైతం నీరు చేరి జనాలకు ఇబ్బందులు తప్పడం లేదు. గంగారం పెద్ద చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో పూర్తిగా నీరు చేరింది. అపర్ణకు వెళ్లే దారిలో పూర్తిగా నీరు చేరడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గత రాత్రి నుండి స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ క్షేత్రస్థాయిలో పర్యటించారు.సోమవారం ఉదయం నుండి మియాపూర్,చందానగర్,హాఫీజ్ పెట్,శేరిలింగంపల్లి డివిజన్ లలో ఆయా కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.దీప్తిశ్రీనగర్, గంగారం, మియాపూర్ లక్ష్మీ నగర్ చెరువు, అల్వీన్ కాలనీ ఫేజ్ 2, అంబీర్ చెరువు, ఎల్లమ్మబండ, ధరణి నగర్, లింగంపల్లి, చందానగర్ గంగారం పెద్ద చెరువు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. జీహెచ్ఎంసీ సిబ్బందితో మ్యాన్ హెూల్స్ లను క్లియర్ చేయించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అయితే సిబ్బందిని నియమించారు.వర్షాలకు రోడ్లపై ఎక్కడా నీరు నిల్వకుండా తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల మీద నుంచి కాల్వల్లోకి వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని విభాగాల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు.భారీ వర్షాల వలన ప్రమాదాలు,ప్రాణ నష్టం జరగకుండా నియమించబడిన అధికారులు, సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని తమకు కేటాయించిన కాలనీల్లో పర్యటించి ప్రమాదరకార మ్యాన్ హెూల్స్,నాలాలకు సేఫ్టీ జాలీలు,అనధికార సెల్లార్ గుంతలు,శిథిల భవనాలు,లోతట్టు ప్రాంతాలు మొదలైనవి గుర్తించి ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం ఇచ్చి గుర్తించిన వాటిలో పనులు వెంటనే జరిగేలా చూడాలని డీసీ సూచించారు. నిర్లక్ష్యం వహించకుండా అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి సర్కిల్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్,ఇంజనీరింగ్ విభాగం అధికారులుఈఈ జికెడి ప్రసాద్ , డీఈ రమేశ్,ఏఈ భాస్కర్,మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, యాదగిరి గౌడ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,గోపాల్ యాదవ్, రవి యాదవ్, శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మేయర్ అమర్ సింగ్





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్హా కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్,కార్పొరేటర్ల తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులుహామాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.ఆపత్కాలంలోహాఅండగా ఉంటున్నారని వారికి ఎప్పటికి రుణ పడి ఉంటామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి కౌడ పోచయ్య,బచ్చరాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి సతీష్,పాశం బుచ్చి యాదవ్, తుంకుంట్ల శ్రీధర్ రెడ్డి,బైటాంటి ఈశ్వర్ రెడ్డి,యాసరం మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెట్టుగుట్ట శ్రీ సీతా రామచంద్ర స్వామి కి తైలాభిషేకం



కాజీపేట , సెప్టెంబర్ 2 (నమస్తే హైదరాబాద్ ) దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీ మెట్టుగుట్టపై గల శ్రీ సీతా రామచంద్ర స్వామి మరియు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థానములలో తేది:05.08.2024 నుండి 02.09.2024 వరకు శ్రావణ మాసోత్సవాలలో భాగంగా చివరి రోజైన నేడు తేది: 02.09.2024 శ్రావణమాసం చివరి సోమవారం అమావాస్య సందర్భంగా శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి ప్రాతఃకాల తైలాభిషేకం నిర్వహించి అనంతరం భక్తులకి దర్శనం కల్పిచగా, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించి, అభిషేకం చేసినారు. తదుపరి మధ్యాహ్నం స్వామి వారికి విశేషంగా అన్నపూజ నిర్వహించి ప్రత్యేకంగా అలంకరణ చేసినారు. తదుపరి రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక అర్చనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి %ఖ%. శేషభారతి , శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ శ్రీ పైడిపాల రఘుచందర్ ఆధ్వర్యంలో జరుగగా అర్చకులు శ్రీ రాగిచేడు అభిలాష్ శర్మ శ్రీ పరాశరం విష్ణువర్ధనాచార్యులు , శ్రీ పారుపల్లి సత్యనారాయణ శర్మ , ధర్మకర్తలు బైరి రాజు , వస్కుల ఉమ , దండిగం శ్రీనివాస్ , రొడ్డ దయాకర్ గారు, బోగి కేదారి , మాడిశెట్టి జ్ఞానేశ్వరి , ఆలయ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



కాజిపేట్ సెప్టెంబర్ 2 (నమస్తే హైదరాబాద్ )02-09-2024 సోమవారం రోజున మడికొండ చౌరస్తాలో 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి పాటించారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, 64 డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, 64వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ బైరి లింగమూర్తి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, సీనియర్ నాయకులు పల్లపు అర్జున్, కొత్త కృష్ణా రెడ్డి,కొప్పుల నవీన్ యాదవ్, దండిగం వెంకట్ యాదవ్, బైరపాక వేణు , బత్తుల సుమన్, చేపూరి అశోక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు.

# కోట్లల్లో డబ్బు కొల్లగొట్టిన సైబర్ నేరస్థుల జంట అరెస్టు




హనుమకొండ, సెప్టెంబర్ 2 (నమస్తే హైదరాబాద్)తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందిస్తామని మోసానికి పాల్పడుతూ అన్లైన్లో దేశ వ్యాప్తంగా ప్రజల నుండి కోట్ల రూపాయలను కొల్లగొట్టిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఒక మహిళతో సహా ఇద్దరు సైబర్ నేరగాళ్ళను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో పని చేస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ విభాగం పోలీసులు సోమవారం అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు చెక్కు బుక్కులు, క్రెడిట్, డెబిట్ కార్డులు, పెన్ డ్రైవ్లను, సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ తమిళనాడు రాష్ట్రం తాంబరం పట్టణానికి చెందిన జసిల్ (38), ప్రీతి (32) ఈ ఇద్దరు సైబర్ నిందితులు గత కొద్ది కాలంగా పెట్టిన పెట్టుబడికి ఎక్కువ డబ్బులు తిరిగి వస్తాయని తప్పుడు ప్రచారంతో గొల్డ్మ్యాన్ సచ్, యాం బ్రాండింగ్స్ అనే తప్పుడు వెబ్సైట్లలో ప్రజలతో భారీ మొత్తంలో డబ్బు పెట్టుబడి పెట్టించి, ఇలాంటి పెట్టుబడుల కోసం నిందితులు రెండు ప్రవైయిట్ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి ఈ ఖాతాల్లో జమయిన డబ్బును విత్ డ్రా చేసి ఈ సైబర్ జంట జల్సాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేసేవారు. ఇదే రీతిలో హనుమకొండకు చెందిన ఒక వ్యక్తి ఈ సైబర్ నేరగాళ్ళ తప్పుడు ప్రచారాన్ని నమ్మి వీరూ సూచించిన నకిలీ వెబ్ సైట్లలో సూమారు 28 లక్షల రూపాయలను పెట్టుబడి పెట్టి మోసపోయినట్లుగా గుర్తించాడు. దీనితో వరంగల్ సైబర్ క్రైమ్ విభాగం పోలీసులను అశ్రయించడంతో పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు సైబర్ క్రైం ఏసిపి విజయ్కుమార్ అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు టెక్నాలజీ అధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు నిన్నటి రోజున ఈకిలాడీ జంటను చెన్నైయ్లోని సలయూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేసి స్థానిక జిల్లాలో కోర్టులో హాజర్పర్చిన అనంతరం సైబర్ విభాగం పోలీసులు నిందితులను సోమవారం ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్కు తీసుకవచ్చారని తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను పోలీసులు విచారించగా నిందితులు వరంగల్ కమిషనరెట్ పరిధిలో రెండు సైబర్ నేరాలకు పాల్పడినట్లుగా అంగీకరించడంతో పాటు, దేశ వ్యాప్తంగా సూమారు 150 కి పైగా సైబర్ నేరాలకు పాల్పడి ప్రజలను మోసం చేసి పెట్టుబడుల రూపంలో కోట్ల రూపాయల డబ్బులను వసూళ్లకు పాల్పడగా, ఈ సైబర్ నేరస్థుల జంట తెలంగాణ రాష్ట్రంలో 15 నేరాల్లో మూడు కోట్లకు పైగా డబ్బు వసూళ్ళు చేసినట్లు నేరస్థులు అంగీకరించారని తెలిపారు. ముఖ్యంగా ఇంత మొత్తంలో మోసానికి పాల్పడిన నిందితులు ఏ ఖాతాలకు డబ్బు మళ్ళీంచారు అనే దానిపై కూడా విచారణ చేపట్టడంతో పాటు ఈ నేరాల్లో ప్రత్యక్ష్యంగాని, పరోక్షంగాని పాల్గోన్న నిందితులు అరెస్టు చేయడం కూడా జరుగుతుందని. అలాగే నిందితులు వినియోగించిన బ్యాంక్ ఖాతాల సంబందించిన లావాదేవిలను నిలిపివేయవద్దాయని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఈ సైబర్ నేరస్థుల జంటను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్స్ ఏసీపీ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్.ఐలు చరణ్కుమార్, శివకుమార్, ఏఏఓ సల్మాన్పాషా, కానిస్టేబుళ్ళు రాజు, ఆంజనేయులు, దినేష్, అనూషలను పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో అదనపు డీసీపీ రవి పాల్గొన్నారు.

# ఆయుర్వేద ఆసుపత్రిని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్




హనుమకొండ, సెప్టెంబర్ 2 (నమస్తే హైదరాబాద్) హనుమకొండ రాంనగర్ లో ఏర్పాటు చేసిన మాధవ్ బాగ్ ఆయుర్వేద ఆసుపత్రిని శనివారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలను పరిశీలించి సంతృప్తి వ్యక పరిచారు. ఆయుర్వేదిక్ చికిత్స ప్రజలు చికిత్స చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, డాక్టర్లు రఘు, గాయత్రి, మహేష్,. ప్రేమానందరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్ కు ఘన నివాళి



హనుమకొండ, సెప్టెంబర్ 2 (నమస్తే హైదరాబాద్) దివంగత ముఖ్యమంత్రి వైస్సార్ 15వ వర్ధంతిని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమవారం వరంగల్ కాంగ్రెస్ భవన్ లో వైస్సార్ చిత్రపటానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలు కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకాన్ని, ఉచితంగా 108సేవలను ప్రారంభించారాని, వైస్సార్ ఆశయాలను తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యాకర్తలు తుచ తప్పకుండ పాటిచాలని కోరారు. వైస్సార్ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి మొదటి సంతకం ఉచిత విద్యుత్తు పై పెట్టిన సందర్భంగా రాష్ట్రంలోని రైతులు ఇంకా మదిలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. వైస్సార్ భౌతికంగా మన మధ్యలో లేకున్నా వారి నైతికంగా వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

# కంటూరి సోమయ్య అనే రైతు పాస్ బుక్ మిస్సింగ్



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కా%శీ%టరి సోమయ్య సన్నాఫ్ నరసయ్య సోమవారం ఇతనీ పట్టా పాస్ బుక్ పోయినది. దయచేసి పట్టా పాస్ బుక్ నెంబర్ %%23030081815 నెంబర్ గల ఖాతా నెంబర్2638 ఆధార్ కార్డు నెంబర్ .396774232819. ఎవరికైనా దొరికితే సమాచారం ఇవ్వగల రని రైతు మనవి చేయుచున్నారు.

## సాగర్ ఎడమ కాలువ గండిపడిన ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



నమస్తే హైదరాబాద్ : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం గ్రామం వద్ద ఉన్నటువంటి ఎడమ కాలువ కు భారీగా గండిపడటంతో దాదాపు 1000 ఎకరాలకు పైగా వరి పొలాలు నీటమునుగాయి. ఈ సందర్భంగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఎడమ కాలువ వద్ద గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ భారీ వర్షాలకు పాలేరు రిజర్వాయర్ నుండి బ్యాక్ వాటర్ ఎడమ కాలువకు వస్తుండడంతో పైనుంచి నాగార్జునసాగర్ వాటర్ కూడా వస్తుండడంతో ఈ భారీ వరద తాకిడికి ఈ భారీ గండి పడిందని మరో రెండు రోజులలో ఈ వరద ఉధృతి తగ్గిన వెంటనే కాలువ గండి పడిన ప్రాంతాన్ని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని నష్టపోయిన రైతులకు ప్రభుత్వంతో మాట్లాడి ప్రతి రైతుకి ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాగిత రామచంద్రపురం గ్రామ ప్రజల రైతులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి వద్ద తమ బాధను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరుడు ఎస్.ఐ యాదగిరి రెడ్డికి ఘన నివాళులు



హనుమకొండ, సెప్టెంబర్ 2 (నమస్తే హైదరాబాద్) నక్సల్స్ చేతుల్లో మరణించిన ఎస్.ఐ యాదగిరి రెడ్డి వర్ధంతిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్.ఐ యాదగిరి రెడ్డి చిత్రపటానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ముందుగా పూల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇతర పోలీస్ ఉన్నతాధికారులు ఎస్.ఐ యాదగిరి రెడ్డికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ 1985 సంవత్సరం సెప్టెంబర్ రెండవ తారీఖున కాజీపేట ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ యాదగిరి రెడ్డి తన భార్యను కాజీపేట రైల్వే స్టేషన్‌లో ఎక్కించి తిరిగి వస్తున్న ఎస్.ఐ యాదగిరి రెడ్డిపై రైల్వే ఫ్లాట్‌ఫారం మీద పీపుల్స్‌వార్ నక్సల్కెట్లు కాపుకాసి కాల్పులు జరిపి ఎస్.ఐ యాదగిరి రెడ్డిని అతిదారుణం హత్య చేయడం జరిగిందని, ఎస్.ఐ యాదగిరి రెడ్డి ఆశయ సాధనకు ప్రతి పోలీస్ కృషి చేయాలని, యాదగిరి రెడ్డి స్పూర్తిగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, అలాగే ఎస్.ఐ యాదగిరి రెడ్డి సేవలకు గుర్తుగా కమిషనరేట్ కార్యాలయములోని సమావేశ ప్రాంగణానికి ఎస్.ఐ యాదగిరి రెడ్డి సమావేశ ప్రాంగణంగా వరంగల్ పోలీస్ కమిషనర్ నామకరణం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, ఏసిపి జితేందర్ రెడ్డి, డేవిడ్‌రాజు, పోలీస్ సంక్షేమాధికారి ఆర్.ఐ సతీష్‌తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎస్ హెచ్ ఓ ని కలిసిన తాడు మడికొండ నాయకులు



కాజీపేట్ ,సెప్టెంబర్ 2 ( నమస్తే హైదరాబాద్)పట్టణ నూతన ఎస్ హెచ్ ఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన పుల్యాల కిషన్ ను సోమవారం తెలంగాణ ఆటో డ్రైవర్ యూనియన్ ( తాడు) నాయకులు మడికొండ తాడు యూనియన్ అధ్యక్షులు గోపన బోయిన రాజు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తాడు గౌరవ సలహా దారులు బైరి కొమురయ్య గారు పూల మొక్కను అందించారు. ఎస్ హెచ్ ఓ మడికొండ పుల్యాల కిషన్ మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ప్రతి ఆటో డ్రైవర్ కు లైసెన్సులు ఇప్పిస్తానని, ప్రతి ఒక్క డ్రైవర్ కాకి చొక్కా ధరించి ఆటో నడపగలరని కోరారు.సన్మానించిన వారిలో ముఖ్య సలహాదారు బరిగల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు ఎండి సలీం,వల్లెపు రమేష్, బుర్ర ఎల్లాగౌడ్, లింగాల సతీష్, అల్లం హరీష్ , మడికొండ తాడు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి, కమిటీ ఏర్పాటు







ఘట్కేసర్ 2 సెప్టెంబర్ (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి రావినూతల శశిధర్, మేడ్చల్ కన్వీనర్ గుండ్ల రామతీర్థం చేతుల మీదుగా ఈరోజు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మేడ్చల్ జిల్లా అసెంబ్లీ కో కన్వీనర్ గా చాముకూర సత్యనారాయణ రెడ్డికి నీయమక పత్రాన్ని ఇవ్వడం జరిగింది, అదేవిధంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పోచారం మున్సిపల్ కన్వీనర్ గా నల్లగోని కృష్ణ గౌడ్ కి నియామక పత్రాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మా మీద నమ్మకంతో మాకు భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి నుండి ఈ పదవులు ఇచ్చినందుకు రావినూతల శశిధర్ మరియు గుండ్ల రామతీర్థంకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర రెడ్డి 15 వ వర్ధంతి సభా కార్యక్రమము





నమస్తే హైదరాబాద్ : నంద్యాల జిల్లాబనగానపల్లె నియోజకవర్గం బనగానపల్లె పట్టణంలోని పెట్రోల్ బంకు కూడలి వద్ద స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 15వ వర్ధంతి సందర్భంగా బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి వైఎస్ఆర్ పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలో సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పేదల ముఖ్యమంత్రి మన స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారిని ఆయన హయాంలోనే ఆరోగ్య శ్రీ పథకం, ఫీజు రియంబర్స్మెంట్ పథకం, రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్ లాంటి మహత్తర పథకాలను ప్రవేశపెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి .ఆయన మరణనంతరం ఆయన అడుగుజాడల్లోనే ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పథకాలు తీసుకువచ్చి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక స్వావలంబన తీసుకువచ్చిన నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్కు రాజ్యాంగం అమలు చేయడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీని ఆదః పాతాళానికి తొక్కడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. నాడు వైఎస్ఆర్ పార్టీ పాలనలో ఎక్కడైనా గుంతలు కనపడితే సెల్ఫీలు దిగినటువంటి నాటి తెలుగుదేశం పార్టీ నాయకుడు బీసీ జనార్దన్ రెడ్డి నేడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న బీసీ జనార్దన్ రెడ్డికి బనగానపల్లె నియోజకవర్గం లో రోడ్లమీద గుంతలు కనబడడం లేదా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..